క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక

చిత్తూరు కార్పొరేషన్: నగరానికి చెందిన ఆరుగురు వైఎస్సార్ సీపీలో సోమవారం చేరారు. పార్టీ కార్యాలయంలో చిత్తూరు అభ్యర్థి విజయానందరెడ్డి వారికి కండువావేసి ఆహ్వానించారు. చేరినవారిలో తేనెబండకు చెందిన అశోక్‌కుమార్, అశోకపురానికి చెందిన మున్నా, అసీఫ్, షానవాజ్, బర్కాత్, ఎస్.బాషా తదితరులు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం



మజ్జిగ పంపిణీని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

చిత్తూరు రూరల్: ఎండల దృష్ట్యా చిత్తూరు నగరం గిరింపేటలోని చాముండేశ్వరమ్మ దేవాలయం వద్ద సోమవారం దాత పార్థసారథి నాయుడు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండల దృష్ట్యా ఈ మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఇది నెల రోజుల పాటు కొనసాగించనున్నట్లు దాత తెలిపారు. అనంతరం తిరుమలకు నడక దారిన వెళ్లే శ్రీవారి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృ సేవా సమితి అధ్యక్షులు కంద తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కాణిపాకం (చిత్తూరు రూరల్): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి సోమవారం దాతలు నగదు విరాళంగా అందించారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన శంకర్ రాజా ఆలయ అభివృద్ధికి రూ.50,116, గో సంరక్షణ ట్రస్టుకు రూ.50,116, తిరుపతికి చెందిన శ్యామ్‌కుమార్ గో సంరక్షణకు రూ.1,01,116 అందజేశారు. వారికి ఆలయ అధికారులు స్వామి దర్శనభాగ్యం కల్పించి వేదపండితుల ఆశీర్వచనాలు అందజేశారు.

సమాచార స్రవంతి ఆవిష్కరణ



సమాచార స్రవంతి పుస్తకాలను ఆవిష్కరిస్తున్న డీఈఓ దేవరాజు

చిత్తూరు కలెక్టరేట్ : ఎస్టీయూ సంఘం రూపొందించిన సమాచార స్రవంతి పుస్తకాన్ని డీఈఓ దేవరాజు ఆవిష్కరించారు. డీఈఓ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న ఎస్టీయూ నాయకులు గంటామోహన్ మాట్లాడుతూ గత ఏడాది మూల్యాంకనం విధుల నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ విజయేంద్రరావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదన్‌మోహన్‌రెడ్డి, మోహన్, నేతలు యువరాజు పాల్గొన్నారు.

14 నుంచి అగస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 23వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం తెలిపారు. 13న సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు గణపతి ఉత్సవం, అంకురార్పణ నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వర స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రోజూ ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రోజూ రాత్రి 7 గంటలకు స్వామివారి వాహనసేవ ఉంటుంది. 15న సింహ వాహనం, 16న హంస వాహనం, 17న శేషవాహనం, 18న నంది వాహనం , 19న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20న రథోత్సవం కనులపండువగా జరగనుంది. ఏప్రిల్ 21న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వ వాహన సేవ జరుగనున్నాయి. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఉత్తరీయం, రవికె, లడ్డూ, అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. 22న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు. 23న కైలాసకోనలో త్రిశూల స్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఆలయానికి ఈ పేరు ఎలా వచ్చిందంటే..

నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా బాణపట్టమును అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ట చేసి పూజించడం వల్ల స్వామివారికి అగస్తీశ్వర స్వామి అని పేరు వచ్చింది.

సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ..!

- అందరికీ అందేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం
- చిత్తూరులో 134 మంది వలంటీర్ల రాజీనామా
- ఇప్పటి వరకు రూ.18.57 కోట్ల ఆస్తిపన్ను వసూలు
- నీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకున్నాం
- మీడియాతో మునిసిపల్ కమిషనర్ అరుణ




మాట్లాడుతున్న కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనలతో ఈనెల 3వ తేదీ నుంచి అన్ని వార్డు సచివాలయాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ జంగిటి అన్నారు. సామాజిక పింఛన్లను లబ్ధిదారులు సచివాలయాలకు వచ్చి తీసుకోవాలని, ఇక్కడ ఎలాంటి తోపులాటలు, ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆమె పలు విషయాలపై మీడియా సమావేశం నిర్వహించి వివరించారు. ఆ విషయాలు కమిషనర్ మాటల్లోనే..

- మున్సిపల్ పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ కోసం కార్పొరేషన్ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 3వ తేదీ నుంచి ఆయా వార్డు సచివాలయాల్లో కార్యదర్శులు పింఛన్లను అందజేస్తారు. క్లస్టర్ వారీగా లబ్ధిదారులకు టైమ్ స్లాట్ కేటాయించాం. ఎన్నికల కోడ్ ఉండడంతో ఎలాంటి లోగోలులేని కార్డుల ద్వారా నగదు చెల్లిస్తాం. నగరంలో 16,697 పింఛన్ల పంపిణీకి క్లస్టర్ వారీగా కార్యదర్శులను కేటాయించాం. సచివాలయాల్లో తాగునీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశాం. మంచంపై ఉన్న రోగులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్ అందిస్తాం. నగరంలో మొత్తం 134 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.
- సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నగరంలో 150 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ప్రతీ ఒక్క పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ర్యాంపులు పెట్టాం. అలాగే విద్యుదీకరణ, మరుగుదొడ్లు, నీటి సరఫరా, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు పూర్తి చేశాం. ప్రతీ పోలింగ్ కేంద్రంలో స్టేషన్ నెంబర్, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, బూత్ లెవెల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్లు రాయించాము.
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేయడానికి ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల భవనాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాజకీయపరమైన బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు, విద్యుత్ స్తంభాలు, గోడలకు ఏర్పాటు చేసిన స్టిక్కర్లను ఇప్పటికే తొలగించాం. సి-విజిల్ యాప్‌లో అందిన 26 ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకున్నాం. ప్రతీ ఒక్క రాజకీయపార్టీ, ప్రజలు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిలో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అవగాహన పెంచుకొని సహకరించాలి.
- నగరంలో 50 డివిజన్లకు గానూ 39 డివిజన్లకు కలవకుంట జలాశయం నుంచి నీళ్లను అందిస్తున్నాం. ప్రస్తుతం జలాశయంలో 2,100 ఎంఎల్‌డీల నీళ్లు ఉన్నాయి. మరో మూడు నెలలకు ఇలాంటి ఇబ్బంది ఉండదు. మిగిలిన 11 వార్డుల్లో బోర్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. సమస్య ఎక్కువగా ఉంటే అదనంగా ట్యాంకులతో సరఫరా చేస్తాం. మొత్తం 463 బోర్లకు గాను 457 బోర్లు పనిచేస్తున్నాయి. మిగిలినవి మరమ్మతులు చేయిస్తున్నాం. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే ఫోన్- 98499 07885 కు వాట్సాప్‌లో చెబితే వెంటనే స్పందిస్తాం.
- 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 31వ తేదీ నాటికి గరిష్ట స్థాయిలో రూ.18.57 కోట్ల పన్నుల రూపంలో వసూలైంది. ప్రభుత్వం ఇచ్చిన వడ్డీమాఫీ ద్వారా ఆఖరి రోజైన ఆదివారం మాత్రమే రికార్డు స్థాయిలో రూ.1.53 కోట్ల పన్నులు వసూలైంది. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి గోపాలకృష్ణవర్మ, మెప్మా సీఎంఎం గోపి పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



కవాతు చేస్తున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చిత్తూరు టూటౌన్ సీఐ ఉలసయ్య అన్నారు. నగరంలోని ప్రశాంత్‌నగర్‌లో సోమవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణం కల్పించడానికి పోలీసుశాఖ సిద్ధంగా ఉందని చెప్పారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



స్థానికులతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గత ఐదేళ్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. బీవీరెడ్డికాలనీ పరిసర ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వానికి, ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి తేడాను గమనించాలని ప్రజలను కోరారు. వలంటీర్ల ద్వారా సంక్షేమాన్ని మన ఇంటికే పంపించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదన్నారు. అలాంటి వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో వందల కోట్లలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టారని గుర్తుచేశారు. ప్రజలందరూ జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మళ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేయాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడితో మాట్లాడుతున్న ఇందుమతి

మళ్లీ గెలిపించుకుందాం

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుని జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని ఆ పార్టీ చిత్తూరు అభ్యర్థి విజయానందరెడ్డి సతీమణి ఇందుమతి తెలిపారు. స్థానిక తిమ్మసానిపల్లె, పరిసర ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ, పథకాలను, నగరంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని కోరారు. సంక్షేమం అభివృద్ధితో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శోభ నాయకులు శిరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అన్ని స్థానాలు గెలుస్తాం

- చిత్తూరులో రైల్వే ఫై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తాం : ఎంపీ రెడ్డెప్ప
- వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవడానికి సిద్ధం : విజయానందరెడ్డి



సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీ రెడ్డెప్ప, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: రానున్న ఎన్నికల్లో జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేసి అన్ని స్థానాల్లో గెలుస్తుందని ఎంపీ రెడ్డెప్ప అన్నారు. ఆయన సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు సింగిల్‌గా పోటీచేసి గెలిచే దమ్ము లేదని అందుకే పొత్తులతో వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని పొత్తులతో వచ్చినా ఈ సారి చిత్తుకావడం ఖాయమన్నారు. కుప్పంలో బాబు ఓడిపోయి భరత్ గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా లేనివారికి, కోటీశ్వరులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇవ్వడం ఆ పార్టీకు అలవాటు అన్నారు. ఎక్కడో ఉన్న కోటీశ్వరుడిని తీసుకొచ్చి చిత్తూరులో టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని చెప్పారు. డబ్బులుంటే టీడీపీలో లీడర్లు కావచ్చని చెప్పారు.

చిత్తూరులో రైల్వే బ్రిడ్జి

ఎన్నికలు పూర్తయిన తరువాత స్థానిక అంబేడ్కర్ భవన్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. నగరంలోని ఓవర్‌బ్రిడ్జిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉందన్నారు. పలువురు సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అంబేడ్కర్ భవన్ సమీపంలో బ్రిడ్జి నిర్మిస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూతలపట్టులో బుధవారం జరగనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయడానికి అందరూ సిద్ధం అంటూ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్ తదితరులు పాల్గొన్నారు.



విజయానందరెడ్డికి ప్రసాదం అందజేస్తున్న పూజారి

కాళభైరేశ్వర స్వామి సేవలో విజయానందరెడ్డి

తవణంపల్లె: మండల కేంద్రంలో వెలసిన శ్రీ కాళభైరేశ్వరస్వామిని సోమవారం చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి విజయానందరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆయన కాలభైరేశ్వరునికి, శివలింగానికి అభిషేకం చేయించారు. అనంతరం స్వామికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజారి సుబ్రమణ్యం మండలంలో విజయానందరెడ్డిని, కుటుంబ సభ్యలను ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామికి ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శాలువలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

సదుం: మండలంలోని పాపిరెడ్డిగారిపల్లెలో నూతన యల్లమ్మ ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామోత్సవం, గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, వాస్తుహోమం, దీక్షాధారణ వంటి కైంకర్యాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలి

బంగారుపాళెం: విద్యార్థులు ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలని మండలంలోని కుప్పాలపల్లెలోని బ్రహ్మర్షి పత్రీజీ పిరమిడ్ మాస్టర్ రోహిణీలక్ష్మి సూచించారు. స్థానిక ఎస్టీ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కలిగించారు. విద్యార్థులకు ధ్యాన ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ధ్యానం ఎప్పుడు చేయాలి, ఎలా సాధన చేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ధ్యాన సాధన కారణంగా మానసిక శక్తి పెరుగుతోందన్నారు. నిర్మలమైన ఆలోచనలతో మేధోశక్తిని పెంపొందించేందుకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని చెప్పారు. శాకాహారం తీసుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

తవణంపల్లె: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రియాంక తెలిపారు.మండలంలోని పుణ్యసముద్రంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు, మాత్రలు అందజేశారు. తర్వాత గర్భిణులు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి సూచనలు, సలహాలిచ్చారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. గర్భిణులు తప్పకుండా ఐరన్ మాత్రలు వాడాలని చెప్పారు. ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

మల్లకుంటలో వైద్య శిబిరం

మండలంలోని మల్లకుంటలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు, మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు చేయించారు. గర్భిణులు, బీపీ, సుగర్‌వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందజేశారు. రక్తహీనతరాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు, సుజాత, చాముండేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పీలు నిఖిల, మౌనిక, డీఈఓ విజయలక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లకుంటలో వృద్ధురాలికి బీపీ పరీక్షలు చేస్తున్న డాక్టర్ వినయ్‌కుమార్

పేదలకు మెరుగైన వైద్యం

ఐరాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండంలోని 35 యర్లంపల్లెలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో వైద్యాధికారి 70 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. మండే ఎండల నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎస్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

65 మంది రోగులకు ఇంటి వద్దే వైద్య సేవలు

గుడిపాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో ప్రజల ఇంటి వద్దకే వైద్యం వస్తోందని బొమ్మసముద్రం వైద్యాధికారి రష్మిత అన్నారు. కమ్మతిమ్మపల్లెలో సోమవారం గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం బీపీ, షుగర్ ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 65 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఇంటి వద్దనే ఆరోగ్య సేవలను అందించారు. వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి, శిల్ప, సరిత, శివగామి, కిరణ్‌కుమారి పాల్గొన్నారు.







తవణంపల్లె: పుణ్యసముద్రంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ప్రియాంక, గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రష్మిత, ఐరాల: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

నవోదయకు ఆశీష్‌కీర్తన్ ఎంపిక



విద్యార్థి ఆశీష్‌కీర్తన్

తవణంపల్లె: మండలంలోని దిగువ మత్యంకు చెందిన విద్యార్థి ఆశీష్‌కీర్తన్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యాడు. చంద్రగిరిలోని అక్షరధామం పాఠశాలలో శిక్షణపొంది సైనిక్ స్కూల్, నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలు రాశాడు. విద్యార్థి ఆశీష్‌కీర్తన్ సైనిక్ స్కూల్‌కు, నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి చదవడానికి ఎంపికయ్యాడు. దీంతో తల్లిదండ్రులు ప్రసన్నకుమార్, ఝాన్సీ సంతోషం వ్యక్తం చేశారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

కుప్పం రూరల్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో పాలిసెట్–2024కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 26వ తేదీ వరకు ఈ శిక్షణ ఇస్తామని, 10వ తరగతి పరీక్షలు రాసి, పాలిటెక్నిక్ కోర్సులపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తామని, అలాగే బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. శిక్షణ అనంతరం చివర్లో నమూనా పరీక్ష కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9542423396 నంబరును సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

సదుం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మండలంలో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఎస్ఐ మారుతి తెలిపారు. అమ్మగారిపల్లె వద్ద సీఎం బస చేయనుండడంతో మంగళవారం సాయంత్రం 6 నుంచి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఆంక్షలు విధిస్తున్నామని, వాహనాలను బూరగమంద, చీకలచేను, నంజంపేట, సోమల మీదుగా మళ్లిస్తున్నట్లు చెప్పారు.